నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

గురువారం 7 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 7, 2023

SURYAPET

పేజీలు : 8
PAGES






# ఇక 'స్థానిక' సంగ్రామం

## సర్పంచ్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు

**ఈ నెల 30లోగా పీఓ, ఏపీఓ వివరాలను టీ-పోల్‌లో నమోదు చేయాలని ఆదేశం**

**జిల్లా అధికారులు సైతం ఎన్నికలకు సన్నద్ధం**

**మూడు విడుతలుగా సర్పంచుల సమరం**

**పాత రిజర్వేషన్ ప్రకారమే ఎన్నికలు**

**జిల్లాలో 475 గ్రామ పంచాయతీలు, 4,322 వార్డులు**

**వార్డుకో పోలింగ్ స్టేషన్.. 9,500 మంది సిబ్బందికి విధులు**

**ఫిబ్రవరి ఒకటిన ముగియనున్న సర్పంచుల పదవీ కాలం**

3లో..

అసెంబ్లీ ఎన్నికల సమరం ముగిసింది. ఇక స్థానిక సంగ్రామం షురూ కానున్నది. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి ఒకటో తేదీన సర్పంచుల పదవీ కాలం ముగియనుండడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలకు కసరత్తు ముమ్మరం చేసింది. ఈ నెల 30లోగా ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది వివరాలు పంపాలని ఆదేశించింది. పీఓ, ఏపీఓ వివరాలను టీ-పోల్‌లో నమోదు చేయాలని చెప్పింది. ఈ మేరకు జిల్లా అధికారులు సైతం స్థానిక ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు. మూడు విడుతల్లో సర్పంచ్ ఎలక్షన్లు జరుగనున్నాయి. జిల్లాలో 475 గ్రామ పంచాయతీలు, 4,322 వార్డులు ఉండగా ఎన్నికల నిర్వహణకు సుమారు 9,500 మంది సిబ్బంది అవసరమవుతారని అధికారులు చెబుతున్నారు. పాత రిజర్వేషన్ ప్రకారమే ఎన్నికలు నిర్వహించనున్నారు.

– సూర్యాపేట, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ)



# జిల్లా నుంచి ఇద్దరికి అమాత్యయోగం!

**ఉత్తమ్ కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డికి దాదాపు ఖరారు**

**సామాజిక కోణంలో ప్రచారంలో మరో ఇద్దరి పేర్లు**

నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్6 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర మంత్రి వర్గంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ఇద్దరు సీనియర్ నేతలకు దాదాపు బెర్త్ ఖరారైనట్లే. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కీలక మంత్రి పదవులు లభించనున్నాయి. వాస్తవానికి వీరిద్దరు ముఖ్యమంత్రి పదవి రేస్‌లోనూ ఉన్న విషయం తెలిసిందే. ఎన్నికల ప్రచారంలో పలు మార్లు సీఎం పదవికి తాము అర్హులమేనని ప్రకటించారు. చివరి వరకు ముఖ్యమంత్రి పదవి కోసం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గట్టి ప్రయత్నమే

మిగతా 3లో...



# మోగిన పెండ్లి బాజా

## వివాహాలకు 5 నెలలపాటు శుభ ముహూర్తాలు

## ఇక సందడే సందడి.. వివిధ రంగాలకు ఉపాధి



రామగిరి, డిసెంబర్ 6 : పెండ్లిండ్ల సీజన్ మళ్లీ మొదలైంది. కొద్దిరోజుల నుంచి మంచి ముహూర్తాలు లేక వివాహాలు పెద్దగా జరుగలేదు. ఈ నెల నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు వరుసగా కల్యాణ గడియలు వచ్చాయి. డిసెంబర్ 7, 15, 8, 22, జనవరి 3, 6, 5, ఫిబ్రవరి 11, 14, 18, 19, 22, 23, 25, 29, మార్చి 13, 16, 22, 24, 27, 28, 30, ఏప్రిల్ 3, 4 తేదీల్లో మంచి ముహూర్తాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు. వివాహాల నేపథ్యంలో పెండ్లి పత్రికలు, డెకరేషన్, క్యాటరింగ్, వాయిద్య బృందం వాళ్లు, ఫొటో, వీడియో గ్రాఫర్లకు చేతినిండా పని దొరకనున్నది.

# వరి వద్దు ఇతర పంటలు మేలు !



- నేల స్వభావాన్ని బట్టి పంటలు సాగు చేయాలి
- పంట మార్పిడితో చీడపీడలను అరికట్టవచ్చు
- గడ్డిపల్లి కేవీకే మృత్తికా శాస్త్రవేత్త దొంగరి నరేశ్

వివరాలు 5లో..

# జోహార్ బాబా సాహెబ్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి, బడుగు, బలహీన వర్గాలకు బాబా సాహెబ్ చేసిన సేవలను కొనియాడారు.

లోపలి పేజీల్లో..



నల్లగొండలో అంబేద్కర్ విగ్రహం